

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు 8




# దివ్యమైన ప్రేమగాధలు..

## ముఠాకు డబ్బున్నోళ్ళే టార్గెట్

- చట్టంలో లొసుగులు తెలుసుకొని క్రికెట్ బుకీ టు ప్రేమ పెళ్ళిళ్లు వరకు
- చాలామంది తో దివ్యంగా ప్రేమాయణం...
- పేదరికం నుంచి కోట్లకు పడగలెత్తిన ముఠా
- పోలీసులకు చెబితే వీడియో కాల్స్ చూపిస్తామంటూ బెదిరింపులు
- మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
- చేసేదేమీ లేక మరళా డబ్బులిచ్చి వదిలించుకుంటున్న వైనం
- లక్షకాదు రెండు లక్షలు కోట్లలోనే దందా

వివరాలు 2లో

**హస్కీ వాయిస్...**నువ్వు లేకపోతే నేను లేను. పెళ్ళైతే మన భవిష్యత్ మరోలా ఉండాలి..పేదరికం దరి చేరకూడదు. అంటూ బెజవాడలో కిలాడీ లేడి మాయమాటలతో ఒకరిని కాదు ఇద్దరని కాదు చాలా మందితో జరిపిన ప్రేమ పేరుతో పెళ్ళిళ్ళ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇదేంటి ఇంతమందితో నిజంగానే ప్రేమ పెళ్ళిళ్ళ వ్యవహారాలు నడిపిందా అనే డౌట్ రావచ్చు కదా అవును మీరు చదువుతుంది నిజమే...ఈమె అసలు సిసలు లేడీ కాదు దివ్యమైన లేడీ. డబ్బున్నోళ్ళే టార్గెట్ గా ఎంచుకొని మరీ మొదటగా ప్రేమ అంటుంది ఆ తర్వాత పెళ్ళి అంటుంది తర్వాత భర్తలతో లోన్లు తీయించుకొని ఆ డబ్బులు తన అసలు భర్తకు ట్రాన్స్ఫర్ చేసుకొని మోసపోయిన భర్తలను వదిలేస్తుంది. తన సొంతే భర్తే ఈమెతో ఈరకంగా చేయించడం ప్రస్తుతం బెజవాడలో హాట్ టాపిక్‌గా మారింది.



# స్త్రీ శక్తి పథకం.. సూపర్ సక్సెస్



- మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు పథకం భారం కాదు బాధ్యత
- ఈ 6 రోజుల్లో 65 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు
- మరో రెండు సంవత్సరాల లోగా రాష్ట్రంలోని పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులుగా మార్పు
- పథకం తీరుతెన్నులపై సద్విమర్శలకు ఆహ్వానం
- మహిళా ప్రయాణీకుల భద్రత పరంగా రాజీ పడే ప్రసక్తే లేదు.
- తిరుమలకు కూడా ఫ్రీబస్సుపై ఆలోచన చేస్తున్నాము
- ప్రభుత్వానికి కార్మికులు, ప్రయాణీకులు రెండు కళ్లు వంటి వారు.
- రవాణా, యువజన, క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

**విజయవాడ బ్యూరో, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మహిళామూర్తులకు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా అందించిన మరో కానుక స్త్రీ శక్తి సూపర్ సక్సెస్ అయిందని రవాణా శాఖామంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. స్త్రీ శక్తి పథకం సక్సెస్ సందర్భంగా పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏపీఎస్ ఆర్టీసీ అధికారులతో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి ఒక్కో విశిష్టత కలిగి ఉన్నాయని, వాటిలో మహిళామూర్తులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే స్త్రీ శక్తి పథకం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. ఉచిత బస్సు పథకం అమలుకు ముందు పక్క రాష్ట్రాల్లో పథకం అమలు తీరును అధ్యాయనం చేసిన తరువాతనే మన రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మహిళలకు ఉచిత బస్సు పథకమని ఇందుకు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. పథకం అమలు తీరులో చిన్న చిన్న లోటుపాట్లు మిగతా 2లో...

వివరాలు 2లో

## వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదు

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో వివరాలు 2లో

## స్టార్టప్‌లకు సరికొత్త ఊపు

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ధాన్యాన్ని సేకరించుటకు

## సంసిద్ధం కావాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



2

ప్రశాంత వాతావరణంలో వివరాలు 7లో

## వినాయక చవితిని జరుపుకోండి

- మండపాలకు అనుమతులు తప్పనిసరి
- జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

## ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్లు

- నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు
- పెద్దమద్దాలి గ్రామంలో అనధికార లేఅవుట్

7

## వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేదు

**ముందస్తు జాగ్రత్త చర్యలుగా 24 గంటలు పని చేస్తున్న ఫ్లడ్ రెస్పాన్స్ టీం**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ మేజర్ న్యూస్ :** వరదల వల్ల ఎటువంటి ప్రమాదం లేద ని విజయ వాడ నగరపాలక సంస్థ కమి షనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం రామలింగే శ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ ప్రాం తం చివర గల రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ వద్ద లేదు రెగ్యులేటర్ వద్ద ఐమ్యూనిటీ సెక్రటరీలు మూడు షిఫ్ట్ లలో 24 గంటలు ఎప్పటికప్పుడు అక్కడున్న రీడింగ్ ని తమకు సమర్పిస్తున్నారని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది ప్రవాహం కానీ, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం కానీ అదుపులోనే ఉన్నాయని ఎటువంటి ప్రమాదం లేదని, అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల నివాస స్థలాల్లోకి నీరు చేరకుండా, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, ఇంతకుముందు 30హెచ్‌పి సామర్థ్యం గల మోటర్ ను 120 హెచ్‌పి సామర్థ్యం వరకు పెంచి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ అన్నారు. ఈ చర్యలు వరద హెచ్చరిక జారీ చేసిన దగ్గర నుండి ఏర్పాట్లు చేసుకున్నారని, వరద ముంపు ప్రాంతాల్లో ప్రతి చోట ఇటువంటి ఏర్పాట్లను చేసి ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చూసుకునేందుకె ఫ్లడ్ రెస్పాన్స్ టీమ్లను 24 గంటలు, మూడు షిఫ్ట్ లో పెట్టుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నారని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఈస్ట ఎంఆర్ఓ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యాన్ని సేకరించుటకు సంసిద్ధం కావాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి ధాన్యం సేకరణ పై సన్నాహక సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించుటకు అన్ని ఏర్పాట్లు ఇప్పటినుండే పకడ్బందీగా చేయాలన్నారు. జిల్లాలో రైతులు ప్రస్తుతం వరి నాట్లు వేశారని, వరి కోతలు కోసి నవంబర్ మొదటి వారానికి పంట చేతికి వస్తుందన్నారు.ఆ సమయానికి రైతు సేవా కేంద్రాలు, మిల్లర్లు, గోనె సంచులు, రవాణా చేసే వాహనాలు అన్ని కూడా సంసిద్ధంగా ఉండాలన్నారు. గత సంవత్సరం లో జరిగిన విధంగా రైతులకు ఈ సారి ఇబ్బందులు మళ్లీ పునరావృతం కారాదన్నారు. గత ఏడాది అంచనా వేసిన దానికంటే కొద్ది సమయంలోనే అధికంగా ఉత్పత్తి రావడం, వరద నీరు వలన కొంత ఇబ్బంది కలిగిందన్నారు. వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ధాన్యం సేకరణకు చాలా కట్టుదిట్టంగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.జిల్లాలోని మిల్లర్లతో సమావేశం నిర్వహించి దాన్యం సేకరణకు సహకరించాలని కోరాలన్నారు. వారు సహకరించక పోయిన పక్షంలో చుట్టుపక్కల ఉన్న జిల్లాల మిల్లర్లతో కూడా ముందుగానే సంప్రదించి వారిని సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలోని రైతులకు కూడా ధాన్యం సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి రైతు, రైతుసేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయాలన్నారు. ఎఫ్ సి ఐ గోదాములో కూడా ధాన్యం నిల్వలు ఉంచుకునేందుకు ముందుగానే అనుమతులు పొందాలన్నారు.ధాన్యం రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చుకునేందుకు ముందుగానే వాహన యజమానులతో సమావేశం నిర్వహించాలని,ఆ వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రతినిధులు, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు సిబ్బంది ముందుగా సమావేశమై ధాన్యం సేకరణకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, డి ఎస్ ఓ మోహన్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యమైన ప్రేమగాధలు... జంటకు డబ్బున్నోళ్ళే టార్గెట్

**విజయవాడ క్రైం, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** బెజవాడలో కొత్త దందా మొదలైంది. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఆశతో ఏకంగా ప్రేమ వ్యవహారాలు నడిపి ఆ తర్వాత పెళ్ళి వరకు వచ్చే సరికి అప్పటికే అందినకాడ దండుకొని ఉడాయించే భాగోతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. కృష్ణలంకు కు చెందిన మహిళ ప్రేమ పెళ్ళిళ్ళ వ్యవహారం సంచలనంగా మారింది. తన భర్తతో కలిసి డబ్బున్నోళ్ళకు ఎర వేసి వాళ్ళకాడ అందినకాడ దండుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా భార్య భర్తలిద్దరు మరొకరి సాయంతో క్రికెట్ బుకీ రన్ చేస్తుండడంతో పాటు పేకాట నడుపుతారని ప్రచారం జరుగుతుంది. అయితే సదరు మహిళ మాత్రం డబ్బున్నోళ్ళే టార్గెట్ గా ప్రేమాయనం నడుపుతూ పెళ్ళి కూడా చేసుకుంటుంది. ఆ తర్వాత ఈమె అసలు ప్లాన్ అమలు చేస్తుంది. మనం మన పిల్లలు హ్యాపీగా ఉండాలంటే మరింత ఎదగాలని నమ్మబలుకుతుంది. వ్యాపారం ప్రారంభిద్దామంటూ లోన్ లకు అప్లై చేయిస్తుంది. బ్యాంకులో ఎంత లోన్ మంజూరైతే అంతా తీసుకొని తన అసలు సిసలు ప్లాన్ అమలు చేస్తుంది. డబ్బులు చేతికొచ్చాక ఆమె స్టైల్ ఆఫ్ బిహేవియర్ మారిపోతుంది. అతనితో గొడవ పడి ఇంటి నుంచి వెళ్ళిపోతుంది. ఆ తర్వాత మోసపోయిన భర్త అంక్వైరీ చేయగా ఈమెకు గతంలోనే పెళ్ళిళ్ళయ్యాయని తెలుసుకొని మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయిస్తాడు. వెంటనే బాధితుడి ఫోన్ లకు వీడియో కాల్స్ వస్తాయి. పోలీసులకు చెబితే నీ వీడియోలన్నీ బయట పెడతామంటూ బెదిరిస్తారు. దీంతో చేసేదేమీలేక బాధితుడు ఎదురు పరిహారం చెల్లించుకొని మరీ ఆమెను వదిలించుకునే పరిస్థితి. ఇది ఒక్కటి రెండు జరిగిన ఘటనలు కాదు. దాదాపు ఈ జంట చేతిలో ఏడెనిమిది మంది మోసపోయారని ప్రచారం జరుగుతుంది. ఇటీవల మచిలీపట్నం లో కూడా ఒకరిని మోసం చేసి భారీగా డబ్బులు బెదిరించి తీసుకున్నారని ప్రచారం జరుగుతుంది. అయితే బెజవాడలో చాలా పోలీస్ స్టేషన్ లలో మహిళ చేతిలో మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేసేందుకు వచ్చినా ఆ తర్వాత వీడియో కాల్స్ సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరించడంతో చేసేదేమీలేక మరళా అదే పోలీస్ స్టేషన్ లలో సెటిల్ మెంట్లు చేసుకున్నవి అనేకం ఉన్నాయని తెలుస్తోంది.

**కిలాడీ లేడీ ప్రేమ పేరుతో మోసపోయిన కార్పొరేటర్ కొడుకు**

కిలాడీ లేడీ చేతిలో కార్పొరేటర్ కొడుకు మోసపోయాడు. ప్రేమ అంటూ అతనితో గడిపి పెళ్ళి చేసుకొని ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తీరా ఈమె ప్రేమ వ్యవహారాలు వెలుగులోకి రావడంతో ఖంగుతిన్న కార్పొరేటర్ కొడుకు మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు. తీరా పోలీస్ స్టేషన్ లోనే ఆ కిలాడీ లేడీ వీడియోలు బయటపెట్టడంతో చేసేదేమీ లేక ఆమెతో సెటిల్ మెంట్ చేసుకొని బయటపడ్డారు. ఇలా కార్పొరేటర్ కొడుకే కాదు అనేక మంది ప్రముఖులు ఈమె ప్రేమ పెళ్ళిళ్ళకు మోసపోయి భారీగానే నగదు చెల్లించుకున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే బాధితులు మాత్రం ఫిర్యాదు చేసేందుకు ముందుకురాకపోవడంతో ఈ జంట మోసాలు మరింత పెరిగాయి. చూడాలి బెజవాడ పోలీసులు ఈ జంట ఆకృత్యాలు మోస పెళ్ళిళ్ళపై ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని...

**కిలాడి లేడి ప్రేమ భాగోతాలు.. తరువాతి సంచికలలో మరిన్ని..**

## రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో స్టార్టప లకు సరికొత్త ఊపు వస్తుందని.. ఈ వినూత్న వ్యవస్థను యువత సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌ను ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా విజయవాడ ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎనికేపాడు ఆర్‌టీ ఐహెచ్ స్పోక్ కార్యాలయం నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వంశీ ఆదిత్య (మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమి టెడ్), విట్ – అమరావతి డైరెక్టర్ జి.సోమశేఖర్, కె.రాజశేఖర్ (సీఈవో, హ్యాచ్ ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ, ఏపీ), కె.లలిత ప్రసాద్ (సీఎఫ్‌వో, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్), ఔత్సాహక పారిశ్రామికవే త్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్‌ను గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించారని.. దీనికి అనుసం ధానంగా విజయవాడతో పాటు మొత్తం అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను ప్రారంభించినట్లు వివరించారు. పరిశ్రమల స్థాపనకు కొత్త ఆలోచనలతో ముం దుకొచ్చే వారికి అవసరమైన సహాయ సహకారాలు ఈ స్పోక్ ద్వారా అందిం చడం జరుగుతుందని.. పరిశ్రమలతో అనుసంధానించడంతో పాటు అవసరం మేరకు నైపుణ్య శిక్షణ, పెట్టుబడి వనరులు, మార్కెటింగ్ వ్యూహా లు ఇలా వివిధ అంశాల్లో మద్దతుగా నిలుస్తుందన్నారు. ఆలోచన అనేది ఎంత ఇన్నొవే టివ్‌గా ఉంటే వచ్చే ప్రొడక్ట్ కూడా అంతే ఇన్నొవేటివ్‌గా ఉం టుందని.. ఒక



కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలనే గొప్ప లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగంగా ప్రభుత్వం ఆర్‌టీఐహెచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు. ఈ హబ్ ఓ అరుదైన అవకాశమని.. యువత సద్వినియోగం చేసుకోవాలని.. ప్రమోటర్లు, సహ ప్రమోటర్లు సహాయంతో స్పోక్‌ను విజ య వంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొ న్నారు. అనంతరం 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ విద్యార్థులు, యువతలో శాస్త్రీ య దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కరణలు దిశగా నడిపించేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందన్నారు. ఉమ్మడి కృష్ణా, గుం టూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన యువత ఈ స్పోక్‌ను ఉపయోగించుకోవ చ్చని వివరించారు. అదేవిధంగా ఆర్‌టీఐహెచ్ స్పోక్ నిర్మాణం, కార్యకలా పాల ను కూడా జేసీ వివరించారు. కార్యక్రమంలో స్వార్న్ డ్రోన్స్ స్కాన్ క్యూర్, క్యూ ప్రకృతి, కిసాన్ కనెక్ట్, వా బ్రెయిన్, విన్‌స్పైర్, ది 99 కమ్యూనిటీ, డెమోక్రిటో, బుక్ మై సర్వీస్ వంటి 22 స్టార్టప్‌లు స్టాళ్లను ఏర్పాటు చేసి, తమ సేవలను వివరించాయి. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, గ్రామీణ తహసీల్దార్ బి.సుగుణ, వివిధ స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకం.. సూపర్ సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

సహజమని, ఒడిదుడుకులను తట్టుకుని సద్విమర్శలను పరిగణలోకి తీసుకుని పథకంను విజయవంతం చేయడంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు ప్రభుత్వానికి భారం కాదని, బాధ్యత అని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నింటిలో స్త్రీ శక్తి పథకం టాప్ లో ఉంటుందన్నారు. ఈ ఆరు రోజుల్లో 65 లక్షల మందికి పైగా మహిళలు ఫ్రీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ఈ మేరకు ఆర్టీసీకి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందన్నారు. ఫ్రీ బస్సు పథకం ప్రారంభానికి ముందే బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లలలో రద్దీకి అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. దీంతో సమస్యలు ఉత్పన్నమవ్వలేదని వివరించారు. స్త్రీ శక్తి పథకం విజయానికి ఆర్టీసీ సిబ్బంది టీమ్ వర్క్ అద్భుతమన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చిత్తశుద్ధితో పథకంను అమలు చేస్తున్నామని, ఇకపై కూడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పథకంను నిర్విఘ్నంగా అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఫ్రీ బస్సు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందించే యోచనలో ఉన్నామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ప్రతి బస్సులో సీసీ కెమెరాలు, కండెక్టర్ల కు బాడీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు ఆర్టీసీని బలోపేతం చేస్తాం. పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆర్టీసీ పరిపుష్టికి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఆర్టీసీ స్థలాలను లీజుకు ఇచ్చి ఆదాయం సమకూర్చుకుంటామని, కార్గో సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రయాణీకుల రద్దీకి అవసరమైన కొత్త బస్సులను కొనుగోలు చేయలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం త్వరలో 750 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకురానుందని, మరో నాలుగేళ్లలో 2500కు పైగా నూతన బస్సులను కొనుగోలు చేయనున్నామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసే బస్సులన్నీ ఎలక్ట్రికల్ బస్సులే అని వివరించారు. దాంతో రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా పల్లె వెలుగు బస్సులు సైతం ఏసీ బస్సులే ఉంటాయని చెప్పారు. కొండ(ఘాట్ రోడ్) ప్రాంతాల్లో సైతం ఫ్రీ బస్సు అమలు చేస్తున్నామని, రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, మరో వారం రోజుల్లో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. తిరుమలకు కూడా ఫ్రీ బస్సు అమలుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించి అతి త్వరలోనే తిరుమలకు ఫ్రీ బస్సు పై అనుకూల ప్రకటన వస్తుందన్నారు. ఆర్టీసీకి ప్రయాణీకులు, సిబ్బంది రెండు కళ్లు వంటి వారని, వారి సంక్షేమం, రక్షణ బాధ్యతల్లో వెనక్కు తగ్గేది లేదన్నారు. ముఖ్యంగా మహిళల రక్షణ విషయం రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అతి త్వరలో కండెక్టర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని హామి ఇచ్చారు. ఉచిత బస్సు పథకం ఆర్టీసీ సంస్థలోని దాదాపు 75 శాతం బస్సుల్లో వర్తిస్తుందన్నారు. మహిళలు, బాలికలు, ట్రాన్స్ జెండర్లు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక వెసులుబాటును పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తీసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌యం అన్నారు. బుధవారం ఉదయం తన పర్యాటనలో భాగంగా కృష్ణలంక, ఇన్నర్ రింగ్ రోడ్డు రామవరప్పాడు బుడమేరు వంతెన, 33 తూములు, గుణదల గేటు, భరతమాత కాలనీ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుడమేరులో తీస్తున్న పూడికలలో భాగంగా భరతమాత కాలనీలో లాంగ్ ప్రోక్లైమర్‌తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి, బుడమేరు కాలువ చిట్టచివరి వరకు ఎటువంటి అడ్డంకులు లేకుండా, నీటి ప్రవాహం ఉండేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రిడ్జల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగిస్తున్న పనితీరును పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు డ్రోన్‌తో బుడమేరు ప్రవాహన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. బుడమేరు కాలువ ఇరువైపుల ఉన్న ఎలక్ట్రిసిటీ పోల్స్ ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, ఏపీ సీపీడీసీఎల్ వారికి లేఖ రాయాలని చీఫ్ ఇంజనీర్ అని ఆదేశించారు. మరోవైపు నగరంలో పెరుగుతున్న కాలుష్యం, జనాభాకి తగ్గట్టుగా మొక్కల శాతాన్ని పెంచాలని, రోడ్డులకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, ఖాళీగా ఉన్న డివైడర్ల పైన మొక్కలను మార్చాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పమైన హరితాంధ్రప్రదేశ్లో భాగంగా విజయవాడని హరిత విజయవాడగా మార్చాలని. ప్రజలకు ఆరోగ్యకరమైన గాలిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ జూనియర్ శ్రీనివాస రెడ్డి డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధూర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడకు సిఎంఎస్ఇ సిఇవి స్టేజ్ వి బ్యాక్ హో లోడర్, కాంపాక్టర్లు





**విజయవాడ, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** సిఎన్‌హెచ్ బ్రాండ్ అయిన సిఎంఎస్ఇ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్, విజయవాడలో దాని సిఇవి స్టేజ్ వి-లోడర్ బ్యాక్‌హోస్ 770ఎన్‌ఎక్స్‌ని ప్రవేశపెట్టింది. అధిక-పనితీరు గల ఇంజనీరింగ్‌ను స్థిరత్వంతో కలపడం, వినియోగదారులు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ ప్రమాణాలు, పర్యావరణ నిబంధనలకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించడంపై కంపెనీ దృష్టిని కొత్త మోడళ్లు ప్రతిబింబిస్తాయి.సిఎస్ఇ విజయవాడ డీలర్‌షిప్ అయిన శ్రీనివాస ఎడిఫైస్ పవర్ సర్వీసెస్‌లో, సిఎంఎస్ఇ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా & ఎస్ఎఆర్‌సి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శలభ్ చతుర్వే ది, డీలర్ ప్రిన్సిపాల్ వై వి మన్మోహన్‌తో సహా సీనియర్ కంపెనీ నాయకుల సమక్షంలో ఈ పరికరాలను ఆవిష్కరించారు. శ్రీనివాస ఎడిఫైస్ పవర్ సర్వీసెస్ నాయకత్వ బృందం చతుర్వేదితో పాటు హాజరైన వారితో కూడా సంభాషించింది, భారతదేశ మౌలిక సదుపాయాల వృద్ధిని నడిపించడంలో కొత్త సిఇవి స్టేజ్ వి-కంప్లైంట్ శ్రేణి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమం 300 మందికి పైగా విలువైన కస్టమర్లు, ఆర్థిక భాగస్వాములను ఒకచోట చేర్చింది, ఇది సిఎస్ఇ యొక్క తాజా ఆవిష్కరణలపై బలమైన ఆసక్తిని ప్రతిబింబిస్తుంది. ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ, సిఎంఎస్ఇ కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా ఎస్ఎఆర్‌సి మేనేజింగ్ డైరెక్టర్ శలభ్ చతుర్వేది మాట్లాడుతూ, "విజయవాడ సిఎస్ఇ కన్స్ట్రక్షన్‌కు కీలకమైన వృద్ధి కేంద్రంగా ఉంది, దాని వ్యూహాత్మక స్థానం, ప్రధాన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక కారిడార్లకు ప్రవేశ ద్వారం. ఇక్కడ మా అధునాతన సిఇవి స్టేజ్ వి శ్రేణిని ప్రారంభించడం వలన ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపా యాల అవసరాలను తీర్చడానికి ప్రపంచ స్థాయి, మేడ్-ఇన్-ఇండియా పరిక రాలను అందించడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ పట్ల మా నిబద్ధత బలపడు తుంది. ఉత్పాదకతను పెంచే, మా కస్టమర్లకు విలువను సృష్టించే, పచ్చని, బలమైన భారతదేశాన్ని నిర్మించడానికి దోహదపడే స్థిరమైన పరిష్కారాలతో విజయవాడ వృద్ధి కథకు మద్దతు ఇవ్వడం మా లక్ష్యం. కొత్తగా ప్రారంభించబడిన సిఇవి స్టేజ్ 770ఎన్ఎక్స్ అత్యుత్తమ పనితీరు, మెరుగైన ఇంధన సామర్థ్యం, తాజా ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. భారతీయ ఆపరే టింగ్ పరిస్థితుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ కొత్త యంత్రాలు డౌన్‌టైమ్‌ను తగ్గించే, నిర్వహణను సులభతరం చేసే, కఠినమైన సైట్ వాతావరణాలలో నమ్మకమైన పనితీరును అందించే లక్షణాలను కలిగి ఉన్నాయి. అదనంగా, సిఎస్ఇ అనేక అధునాతన భద్రతా మెరుగుదలలను ప్రవేశపె ట్టింది, ఆపరేటర్ సౌకర్యం, వాడుకలో సౌలభ్యం యంత్ర రూపకల్పనలో కేంద్రంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది, మెరుగైన ఉత్పాదకత, వినియోగదారు అనుభవాన్ని అనుమతిస్తుంది.

# సమయానుకూల జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వరి పంటను కాపాడుకోండి



**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్:** ప్రస్తుత కాలంలో వర్షాలకు కృష్ణా జిల్లాలోని వివిధ దశల్లో ఉన్న వరి పంటలో రైతులు తగు సమయానుకూల జాగ్రత్తలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.డి.సుధారాణి తెలిపారు. పమిడిముక్కల మండలం గోపువానిపాలెం, మర్రివాడ గ్రామాలలో బుధవారం శాస్త్రవేత్తల బృందం క్షేత్ర సందర్శనలు చేశారు. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని సూచించారు. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుందని, కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రాము కార్బెండజిం లేదా 2 గ్రాముల కార్బెండజిం, మాంకోజెబ్ కలిసిన మిశ్రమం పిచికారీ చేసుకోవాలని తెలిపారు. పొడ తెగులు వ్యాప్తికి హెక్సాకొనజోల్ 2 మిల్లీ లీటర్లు లేదా వాలిడామైసిన్ 2 మీ.లీ లేదా అజాక్సిస్ట్రోబిన్ 1 మిల్లీ లీటర్ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.చెరుకులో తెల్లదోమ ఉధృతికి ఇమిడాక్లోప్రిడ్ 50 మి.లీ ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చెరుకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా.విజయ భాస్కరరెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా.రేవతి, డా.నవీన్, వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ యార్లగడ్డ పిచ్చేశ్వరరావు, వ్యవసాయ విస్తరణాధికారి సునీల్ గవాస్కర్, వి.ఎ.ఎ. రామకృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

25 YEARS Protecting Lives, Securing Future | SBI Life
Apne liye. Apno ke liye.

## ఎస్‌బిఐ లైఫ్ నుంచి స్మార్ట్ షీల్డ్ ప్లస్' పాలసీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ ప్రైవేట్ రంగ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా ఎస్‌బిఐ లైఫ్ స్మార్ట్ షీల్డ్ ప్లస్ పథకాన్ని ఆవిష్కరించింది. ఇది ఇండివిడ్యువల్, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సిసలైన రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం. నేటి వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చే విధంగా ఇది రూపొందించబడింది. భవిష్యత్ అవసరాలకు కూడా అనువుగా ఉండే విధంగా ఎస్‌బిఐ లైఫ్ - స్మార్ట్ షీల్డ్ ప్లస్ అనేది జీవితంలోని వివిధ దశల్లో పెరిగే బాధ్యతలకు తగ్గట్లుగా, సరళంగా, ప్రొటెక్షన్‌ను పెంచుకోగలిగే విధంగా ఈ పాలసీ ఉంటుంది. లెవెల్ కవర్, ఇన్‌క్రీజింగ్ కవర్, లెవెల్ కవర్ విత్ ఫ్యూచర్ ప్రూఫింగ్ బెనిఫిట్ అనే మూడు ఆప్షన్లలో ఇది లభిస్తుంది. ఇన్‌క్రీజింగ్ కవర్ బెనిఫిట్ వల్ల సమ్ అష్యూర్డ్ ఏటా 5% సింపుల్ రేటు చొప్పున పెరుగుతుంది. ఇలా సమ్ అష్యూర్డ్‌లో గరిష్టంగా 200% వరకు పెరుగుతుంది.

## షియోమీ ఇండియా నుంచి రెడ్‌మీ 15 5జీ



**విజయవాడ మేజర్ న్యూస్ :** గ్లోబల్‌గా 15 సంవత్సరాల ఆవిష్కరణలను, భారతదేశంలో 11 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా షియోమీ ఇండియా, రెడ్‌మీ 15 5జీని ప్రారంభించింది. ఈ కొత్త పరికరం శక్తి, పనితీరు, శైలిని మిళితం చేస్తుంది, ఇది నేటికనెక్టెడ్ వినియోగదారుల కోసం రూపొందించబడింది. రెడ్‌మీ 15 5జీ, సెగ్మెంట్‌లో మొదటిసారిగా 7000 ఎంఏహెచ్ ఈవీ-గ్రేడ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీని పరిచయం చేస్తుంది. ఇది 33 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్, 18 వాట్ రివర్స్ ఛార్జింగ్‌తో 48 గంటల వరకు పవర్‌ను అందిస్తుంది. ఆండ్రాయిడ్ 15తో కూడిన షియోమీ హైపర్ ఓఎస్2పై నడుస్తూ, ఇది అధునాతన ఇంటెలిజెన్స్, సున్నితమైన మల్టీటాస్కింగ్‌ను అందిస్తుంది. ఈ నెల 28 నుండి ఫ్రాస్టెడ్ వైట్, మిడ్‌నైట్ బ్లాక్, శాండీ పర్పుల్ రంగుల్లో లభ్యం కానున్న ఈ ఫోన్ ధరలు రూ. 14,999 నుండి ప్రారంభమవుతాయి.

## కామ్రేడ్ మాచిబోయిన లక్ష్మి నారాయణకు ఘన నివాళి



**తిరువూరు మేజర్ న్యూస్ :** నీతి, నిజాయితీగా, నిబద్ధతగా ఉంటూ కడవరకు తను నమ్మిన కమ్యూనిస్ట్ సిద్ధాంతం కోసం పనిచేసిన మాచిబోయిన లక్ష్మి నారాయణ జీవితం ఆదర్శమైందని సిపిఎం రాష్ట్ర నాయకులు బి. ఆర్. తులసీరావు కొనియాడారు. స్థానిక శాదీఖానాలో సిపిఎం సీనియర్ కార్యకర్త, ఆదర్శ కమ్యూ నిస్టు లక్ష్మీనారాయణ సంతాప సభ సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. లక్ష్మీనారాయణ చిత్ర పటానికి సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు అమర వీరుల విప్లవ గేయాలు ఆలపించారు. రాజకీయ నిబద్ధత నేటి రాజకీయాల్లో లేదని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. ఒక పార్టీలో గెలిచిన ప్రజా ప్రతినిదులు మరొక పార్టీ లోకి వెళ్ళి తమ వ్యాపారులను అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు షేక్ నాగుల మీరా, సీనియర్ సిటిజన్ పసుపులేటి వెంకయ్య, సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, ఐద్వా నాయకులు ఎస్.కుమారి, లక్ష్మి నారాయణ కుమార్తెలు పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి



**తిరువూరు మేజర్ న్యూస్:** ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎల్ ఐ సి కార్యాలయం ముందు బుధవారం ఎల్ ఐ సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ధర్నా నిర్వహించారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ 25 లక్షలు కి పెంచి, వయసు 69 నుండి 85 సం రం వరకు పెంచాలని, మెడి క్లెయిమ్ అందరు ఏజెంట్లకు ఇవ్వాలని, ఏజెంట్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గూడెల్లి రాఘవరావు, పామర్తి అంకులు, ట్రెజరర్ ఎం నాగమణి స్టేట్ ట్రెజరర్ పంతంగి శ్రీనివాసరావు, బుదుపుల రాము, బయ్యారపు శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, గోపి, కంపా వి రావు, వై సూర్యనారాయణ, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నీటి మునిగిన వరి పోలలను పరిశీలించిన అధికారులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల కృష్ణాజిల్లా కేవీకే శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ పరిశోధన స్థానం డా.కే.నాగేంద్ర, డా.యం.వెంకట లక్ష్మి, యశ్వంత్ కుమార్ మండల వ్యవసాయ అధికారి రామ్ కుమార్ నీట మునిగిన వరి పొలాలను నేలకురు, సింహాచలం, ఏన్.గొల్లపాలెం గ్రామాలను సందర్శించారు. ఇందులో భాగంగా ప్రస్తుత కాలంలో వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలీ. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది.పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళ్ళు తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రా కార్బెండజిం లేదా 2 గ్రా కార్బెండజిం, మాంకోజెబ్ కలిసిన మిశ్రమం పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. ఇందులో అభ్యుదయ రైతులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## పింఛన్ తగ్గింపు పై నిరసనకు దిగిన దివ్యాంగులు



**పెడన, మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లుగా పూర్తి అంగవైకల్యము కలిగి 90% దివ్యాంగులమైన మాకు ప్రభుత్వం ప్రతి నెల 15 వేల రూపాయలు పెంచును ఇస్తుంటే నేడు ఈ కూటమి ప్రభుత్వంలో కేవలం 6వేలు మాత్రమే ఇవ్వటం అన్యాయమని తమకు పూర్తి పింఛన్ వచ్చేవరకు నిరసన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని కొంతమంది దివ్యాంగులు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మెడికల్ సర్టిఫికెట్ లో 90 శాతం పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్లు ఇచ్చారని కానీ నేడు ఆ సర్టిఫికెట్లు చెల్లమని చెబుతూ కొత్తగా మెడికల్ సర్టిఫికెట్లలో 75% కొంతమందికి 80% వేసి 15వేల రూపాయల పింఛను 6వేల కు కుదించారని పూర్తి అంగవైకల్యం కలిగి ఏ పని చేసుకోలేనటువంటి మా లాంటి వాళ్ల పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు ఇచ్చింది వైద్య అధికారులు లేనని ఇప్పుడు అదే వైద్య అధికారులు మరలా ఇలాంటి సర్టిఫికెట్లు ఇవ్వటం ఏంటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావాల్సిన పెన్షన్ను ఏటువంటి కోతలు లేకుండా ఇప్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో దాసరి శేషు దాసరి నాగబాబు వల్లభనేని ఆదినారాయణ ఉట్ల కిషోర్ పోలిశెట్టి మోహన్ రావు చలా వెంకన్న పడమట పద్మ తదితరులు ఉన్నారు.

## పేదలకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ



**పెడన, మేజర్ న్యూస్:** పేదలకు అండగా సుఖీభవ ఫౌండేషన్ ఉంటుందని ఆ సంస్థ చేసే పలు సేవలు అభినందనీయమని ప్రెస్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు సుఖీభవ ఫౌండేషన్ చైర్మన్ అద్దంకి నాగ శంకర్, పడమట సాగర్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పెడన పట్టణ చుట్టుపక్కల గ్రామాలలో నివసిస్తున్న గూడు లేని నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగటం అభినందనీయమన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వారు ఎటువంటి పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని తెలుసుకుని సహృదయంతో బియ్యం ఉప్పు పప్పు పంచదార ఉల్లిపాయలు ఇలా నిత్యవసర సరుకులు ప్యాకేజీని సుమారు 20 మందికి అందించడం వల్ల ఆ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెడన ప్రెస్ క్లబ్ సభ్యులు నారగని గంగాధరరావు తోకల సత్యనారాయణ పరస జితేంద్ర జంగాల సురేష్ పిఏసి ఏఎస్ అధ్యక్షుడు కట్ట నాగరాజు రౌతుల పైడిరాజు రైతుల రాజేష్ తదితరులు ఉన్నారు.

# పి 4లో మార్గదర్శిలుగా స్వచ్ఛందంగా చేరేలా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్నత వర్గాల ప్రజలను చైతన్య పరచి పి 4 కార్యక్రమంలో మార్గదర్శిలుగా స్వచ్ఛందంగా చేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి పి4 కార్యక్రమం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం పి 4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 53,759 పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. వారిలో 48,375 బంగారు కుటుంబాలను 4,272 మార్గదర్శి లకు అనుసంధానం చేశామన్నారు. జిల్లాకు చెందిన ఉన్నత వర్గాల ప్రజలు జిల్లాలో గాని, దేశంలోని ఇతర ప్రాంతాల్లో గాని, విదేశాల్లో గాని ఎక్కడ నివసిస్తున్న వారిని గుర్తించి, సంప్రదించి వారికి పి ఫోర్ కార్యక్రమంపై సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. పేద కుటుంబాలను పైకి తేవడమే ప్రధాన లక్ష్యమని, ఆర్థికంగా గాని, పేద కుటుంబాలకు కావలసిన సదుపాయాలు సమకూర్చడంలో గాని, కుటుంబ అవసరాలకు లేదా విద్యకు సంబంధించి సహాయాన్ని గాని ప్రోత్సాహాన్ని గాని అందించాలని మార్గదర్శిలను కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శిలు స్వచ్ఛందంగా పాల్గొనేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులైన జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, డ్వామా పీడీ శివ ప్రసాద్, జిల్లా మార్కెఫెడ్ మేనేజర్ మురళీ కిషోర్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, సిపిఓ భీమరాజు, నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళిక కింద కొత్తగా నియమితులైన యువ నిపుణులు మణికంఠ రావు,జగదీష్,కే ఎన్వి.పావని తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంఎల్ఏ వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు గ్రామ పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ యెనిగళ్ళ నాగేశ్వర రావు, డైరెక్టర్లు కళ్యాణపు నవాబు, చింతల సూర్య చంద్రరావులచే ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాము ప్రమాణ స్వీకారం చేయించి, నూతన కమిటీకు శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందించారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన సహకార సంఘాల కమిటీలు ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ యెనిగళ్ళ నాగేశ్వరరావు, డైరెక్టర్లు నవాబు, చింతల సూర్యచంద్రరావులను కూటమి నాయకులు, రైతులు ఘనంగా సత్కరించారు. ఛైర్మన్ యెనిగళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ పెద్దల ఆకాంక్షలకు అనుగుణంగా, రైతాంగానికి మేలు చేకూర్చేలా అందరి తోడ్పాటుతో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి ప్రముఖులు శాయన పుష్పావతి, వల్లభనేని వెంకటరావు, వల్లభనేని బాబురావు, పోలవరపు వెంకటరావు, వీరమాచినేని శివప్రసాద్, అడుసుమిల్లి చిట్టిబాబు, జంగం మోహన రావు, బొప్పన శివప్రసాద్, కొడాలి రామరాజు, పేర్ని జగన్, తోట చిన్నారి, కాగిత నరేంద్ర, యుగంధర్, అట్లూరి దిలీప్, వల్లభనేని రంగారావు, బెల్లంకొండ ఏడుకొండలు, తూము పద్మజ, ఈడే మోహన్, రామారావు, అడుసుమిల్లి శివ రాజేష్, తోట మల్లి, అల్లూరి వాసు, ఆంజనేయులు, మేక వెంకటేశ్వరరావు, లింగం చిట్టిబాబు, శశికళ, బొర్రా నాగేశ్వరరావు, పులి ప్రసాద్, జపుల్లు, బొల్లా అంకాలరావు, అట్లూరి స్వరూప్, గోవాడ శివ, టి. నాగలక్ష్మి, అబ్దుల్ సత్తార్, దివ్య చౌదరి, కంచర్ల ప్రకాష్, పాగోలు అనిల్, కరీం, లక్ష్మణరావు, బొర్రా ప్రసాద్ పలురు రైతులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

### మితిమీరిన శబ్దాలతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ..

# సైలెన్సర్లు మార్చితే సహించేది లేదు..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పురవీధుల్లో కొంతమంది యువత మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతూ ఎదుటి వారికి సైతం ప్రాణహాని కలిగించే ప్రవర్తిస్తున్నారు. అంతేకాక అధిక శబ్దాలతో సైలెన్సర్లు మార్చుతూ అత్యధిక శబ్దాలను వినియోగిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతూ రహదారులపై బీకర వాతావరణన్ని సృష్టిస్తున్నారు. అలాంటి వారి ఆటలకు చెక్ పెట్టేందుకు కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం సమాయత్తం అయ్యింది.అందులో భాగంగా గత కొన్ని రోజులుగా బందరు పట్టణంలో ట్రాఫిక్ సీ ఐ నున్న రాజు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి ద్విచక్ర వాహనదారులు వాహనాలకి ఉన్న సైలెన్సర్లు తీసివేసి సైలెన్సర్లను మాడిఫై చేసి అధిక శబ్దాలతో సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు గురి చేస్తున్న సుమారు 1,50,000/- విలువ కలిగిన 100 వాహనాల సైలెన్సర్లను తొలగించి మరో మారు వినియోగించకుండా రోడ్డు రోలర్ సహాయంతో స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఆధ్వర్యంలో బందరు డిఎస్పి సిహెచ్ రాజా ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ధ్వంసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ సీహెచ్ రాజా మాట్లాడుతూ. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరీత్యా నేరం. శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం నియంత్రణతో పాటు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికంగా శబ్దం చేసే ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టడం జరిగింది. వాహనాలు కొనుగోలు చేసే సమయంలో ఆర్డిఓ నిబంధనల ప్రకారం సైలెన్సర్ ఉంటుంది అయితే కొంతమంది వ్యక్తులు శబ్దం పెరిగే సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యాన్ని పెంచుతున్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను తొలగించి అధిక సౌండ్ వచ్చే సైలెన్సర్లను మార్చినట్లయితే వాహనదారుడుతో పాటు మార్పు చేసిన మెకానిక్ పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.చట్టం ఏ చెబుతుందంటే.. ఒక వాహనం నిర్ణీత డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్ద కాలుష్యం సృష్టిస్తే అది మోటారు వాహనాల చట్టం ప్రకారం నేరం.నిబంధనలకు విరుద్ధంగా శబ్ద కాలుష్యం సృష్టించే వాహనంపై ఎంవీఐ యాక్ట్ 1988 సెక్షన్ 190(2) ప్రకారం పోలీసుల పాటు రవాణా శాఖ అధికారులు కేసు నమోదు చేయవచ్చు.సంబంధిత వాహన చోదకుడికి రూ.1500 జరిమానాతో పాటు కేసు నమోదు చేయవచ్చు. రెండోసారి శబ్ద కాలుష్యానికి కారణమైతే రూ.3వేల వరకు జరిమానా విధిస్తారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసిన జగన్



## ఎన్నో ఇబ్బందులు వున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాం

## చెవుటూరు సొసైటీ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచాడని, 2019లో ఉన్న రూ.2లక్షల కోట్ల అప్పును 2024 నాటికి రూ.12 లక్షల కోట్లకు పెంచాడని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.జి.కొండూరు మండలం చెవుటూరు పీఏసీఎస్ త్రిసభ్య చైర్మన్ గా ఈమని మురళీకృష్ణ, కమిటీ సభ్యులు ప్రత్తిపాటి యస్సయ్య, కోలా వెంకట నారాయణలు సొసైటీలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. త్రిసభ్య కమిటీని అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తోందని వెల్లడించారు. తల్లికి వందనం, దీపం 2.0, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫించన్ల పెంచి పంపిణీ చేయడం ఇంకా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీకి నిబద్ధతతో పని చేసిన ఈమని మురళీకృష్ణకు ఈ పదవి లభించినట్లు పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గంలో 21 సొసైటీలకు స్వంత భవనాలు తన హయాంలో నిర్మించినట్లు పేర్కొన్నారు.మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా రైతుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా త్రిసభ్య కమిటీ సభ్యులు సేవలు అందించి, పార్టీ ప్రతిష్టను పెంచాలని అన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలన్నారు. సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆదుకునేందుకే సీఎంఆర్ఎఫ్

**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులను మంజూరు చేస్తున్నట్లు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పమిడిముక్కల మండల పరిధిలోని తాడంకి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉండి అనారోగ్యంతో బాధపడుతు చికిత్స చేయించుకునేందుకు ఇబ్బంది పడుతున్న పేదలను ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే పేదలకు ఆర్థిక సహాయాన్ని అందించడం తమ కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పేదలను ఆదుకోవడంలోనూ, పథకాలు అమలు చేయడంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృఢ నిశ్చయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ



సందర్భంగా గ్రామానికి చెందినడొక్కు దుర్గా నాగేంద్రరావు కు 65,000 రూపాయలు, వీరంకి సీతారామానుజమ్మకు 40,350 రూపాయలు, జంపాన ప్రియాంక కు 18,460 రూపాయలు వంతున విడుదలైన చెక్కులను కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారులకు అందించి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితుల గుర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 37మందికి సీఎం సహాయనిధి మంజూరు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. జి.కొండూరు కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ జి.కొండూరు మండలంలో తాజాగా 37 మందికి రూ.18,89,301ల సొమ్ము సీఎం సహాయ నిధి నుంచి మంజూరైనట్లు పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాల రీత్యా ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి, సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం మంజూరు చేసున్నట్లు వెల్లడించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం వర్తించని చికిత్సలకు దీనికింద రీ ఎంబర్స్ మెంట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇవే కాక గత నెల 19 నుంచి నేటి వరకు ఒక నెల రోజుల వ్యవధిలోనే 10 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లకు గానూ రూ.20,05,000లు మంజూరైనట్లు వెల్లడించారు. వైద్య సేవలు, శస్త్రచికిత్సలు చేయించుకునే వారికి ఎల్.ఓ.సిలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సందేశ పత్రాలను కూడా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారంతా పూర్తిస్థాయిలో కోలుకుని సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం సహాయనిధి సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు.ఏపీలోని 175 నియోజకవర్గాల్లో సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయం అత్యధికంగా మంజూరైన మొదటి 10 స్థానాల్లో మైలవరం నియోజకవర్గం ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, వెంటనే సిఫార్సు లేఖలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతున్నట్లు పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన లబ్ధిదారుల తరపున సీఎం చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఓట్ చోరీ అని కొత్త నాటకానికి తెగ తీసిన కాంగ్రెస్



**నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల ఓట్లు వేయించుకొని గెలవలేని కాంగ్రెస్ పార్టీ తామే ప్రవేశపెట్టిన ఈవీఎంలను ఆక్షేపిస్తూ ఓట్ల చోరీ అని కొత్త నాటకానికి తెరదీసి ఎలక్షన్ కమిషన్ మీద ఆరోపణలు చేయటం ఖండించదగ్గ విషయం అని బిజెపి నాయకులు కేదార్నాథ్ శర్మ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ అధికారం లేకపోతే బతకలేని కాంగ్రెస్ పార్టీ గత 15 సంవత్సరాల నుంచి కింద మీద పడుతూ అధికారంలో ఉన్నపుడు ఆ పార్టీని బతికించుకోవడానికి ప్రయత్నం చేయకుండా అవినీతితో పార్టీని దేశాన్ని సర్వనాశనం చేసి ఈ రోజున ఎలక్షన్ కమిషన్ మీద భారతీయ జనతా పార్టీ మీద పడి ఏడుస్తూ ప్రజలలో చులకన అవుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. ఇది సరిపోనట్లుగా విభజించి పాలించి పద్ధతులతో అతి తెలివి రాజకీయాలతో చంద్రబాబు నాయుడు ని ఎలాగోలా భారతీయ జనతా పార్టీ నుంచి విడదీసి తమ పబ్బం గడుపుకోవాలని ఈ రోజున ఉపరాష్ట్రపతి ఎన్నికలలో తెలుగు వ్యక్తిఅయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని పెట్టి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని చెప్పేసి డిమాండ్ చేయటం ఒక పార్టీ కూటమిలో ఉన్నటువంటి పార్టీని విభజించాలనే కుయుక్తి కాకపోతే ఏమిటి అని బిజెపి సీనియర్ నాయకులు కేదార్నాథ్ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అతి తెలివి రాజకీయాలకు కాలం చెల్లిందని ఆయన తెలిపారు.

## దివంగత నేత మెట్లకు ఘన నివాళి

**పెదన మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ సీనియర్ కౌన్సిల్ సభ్యుడు మెట్ల రామ్మోహన్రావు 26వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించామనే ఆయన అభిమానులు కోడూరు శ్రీను తనయుడు మెట్ల గోపి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ మెట్ల రామ్మోహన్ రావు వర్ధంతి సందర్భంగా అమ్మ ఫుడ్ ఫౌండేషన్ లోనే వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు తదితరులు ఉన్నారు.



## రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తాడంకి గ్రామంలో పంజుగుల రామారావు ఇటీవల మరణించగా శాసనసభ్యులు వరల కుమార్ రాజా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రామారావు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులతో వారి కుటుంబ పరిస్థితులను గురించి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 58 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**మొవ్వ, మేజర్ న్యూస్:** బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా సౌజన్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కూచిపూడి ఆరోగ్య ఉప కేంద్రం వద్ద బుధవారం అడ్వాన్సుడ్ మొబైల్ దయాగ్నస్టిక్ యూనిట్ మొబైల్ వాహనం ద్వారా 58 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అవర్ సెల్ఫ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. రాజేశ్వరి తెలిపారు. ఈ వైద్య పరీక్షా శిబిరంలో పిన్నమనేని సిద్ధార్ధ మెడికల్ కాలేజీ గైనకాలజిస్ట్ డాక్టర్ మోహనాజ్, రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం బాలచంద్ర, టెక్నీషియన్లు ఎం ప్రభాకర్ రావు, జి రంజిత్ కుమార్ లు పాల్గొని ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ఎక్స్ బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సి హెచ్ ఓ కే దివ్య, హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు ఏఎన్ఎం జి సమిత పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నులుపురుగు నివారణ మాత్రలు పంపిణీ



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డివార్మింగ్ డే ను పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ ఏ పి భువనేశ్వరి విద్యార్థిని విద్యార్థులకు నులుపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనం చేసేముందు చేతులను పరిశుభ్రంగా కడుగుకోవాలని విద్యార్థులకు భువనేశ్వరి సూచించారు. హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్, సి హెచ్ ఓ కే దివ్య, హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు, ఏఎన్ఎం పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వికలాంగ పింఛను రద్దయిన అప్పీలు చేసుకోవచ్చు



**పెదపారుపూడి ఆగస్టు 20 మేజర్ న్యూస్:** పెదపారుపూడి మండలం వద్ద అన్ని గ్రామ పంచాయతీలలో ప్రస్తుతం వికలాంగుల పెన్షన్ పొందుతూ పెన్షన్ రద్దు, లేదా పెన్షన్ రకం మార్పుతో నోటీసులు అందుకున్న వికలాంగులైన పెన్షన్ దారులు అప్పీల్ చేసుకొనదలిస్తే ఎంపీడీవో కార్యాలయంలో అప్పీలు చేసుకొనవచ్చు అని ఎంపీడీఓ జె.విమాదేవి తెలిపారు. ఎంపీడీఓ ను సంభోదిస్తూ అప్పీలు దరఖాస్తు తో పాటుగా ఆధార్ కార్డు నకలు, పెన్షన్ రద్దు లేదా పెన్షన్ మార్పు నోటీసు, సదరం సర్టిఫికెట్ పాతది, సదరం సర్టిఫికెట్ కొత్తది, అలాగే పెన్షన్ దారుడు ఏదైనా హాస్పిటల్ లో చికిత్స పొందిన లేదా పొందుతున్న డాక్యుమెంట్స్ ఏమైనా ఉంటే అవి జతపరచి సమర్పించవలసి ఉంటుందన్నారు. అప్పీల్ చేసుకున్న వారికి ఎంపీడీఓ లాగిన్ నుండి మరోసారి రీ అసెస్మెంట్ నోటీసు జారీ చెయ్యడం జరుగుతుం దని, పెన్షన్దారులు మరొక్కసారి రీ అసెస్ మెంట్ నిమిత్తం హాజరు కావలసి ఉంటుందని ఎంపీడీఓ తెలిపారు. ముఖ్యంగా అప్పీల్ కొరకు జిల్లా ఆసు పత్రికి వెళ్ళవలసిన అవసరం లేదని, ఎంపీడీఓ రీ అసెస్ మెంట్ కొరకు వెళ్ళమని నోటీసు ఇచ్చిన తర్వాత మాత్రమే నిర్దేశించిన ఆసుపత్రికి వెళ్ళవల సి ఉన్న విషయం గమనించాలని ఎంపీడీఓ విమాదేవి తెలిపారు.



## శ్రీ రంగనాయక ఆంజనేయస్వామి దేవాలయం నూతన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారం



**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రంగనాయక ఆంజనేయ స్వామి దేవాలయం నూతన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం వైభవంగా జరిగింది. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఈ కార్యక్రమంలో పాల్గొని చైర్మన్ ఉయ్యూరు పాండురంగారావు, ఇతర పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టను పెంచేలా నూతన పాలకవర్గం పనిచేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు చిగురుపాటి జగదీష్, కొల్లిపర బాబి, కొల్లిపర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## సాటిలేని ఉత్తమ అధికారి గుడ్లవల్లేరు ఎంపిడిఓ ఇమ్రాన్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఆగస్టు 20 :** ఉత్తమ సేవలతో జిల్లాలో ఉత్తమ ఎంపిడిఓ సేవా పురస్కారం పొందిన గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్‌ను మండల విద్యాశాఖ ఘనంగా సత్కరించింది. ఎంఇఓ జగన్మోహ నరావు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు ఎంపిడిఓ ఇమ్రాన్ ను దుశ్శాలువాలతో, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎంఇఓ-1 జగన్మోహనరావు మాట్లాడుతూ పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా ఉత్తమ ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ రోజూ 7 గంటలకే విధులకు వస్తూ రోజుకు రెండు గ్రామాల్లో పంచాయతీ, సచివాలయ కార్యాలయాలను, కార్యకలాపాలను, పాఠశాలలను తనిఖీ చేయడం, అలాగే లోపాలను మందలింపులతో కాకుండా సూచనలు, సలహాలతో సరిదదిద్దే సాటిలేని మేటి ఉత్తమ అధికారి అంటూ ప్రశంసించారు. కార్యక్రమంలో ఎఇఓ కార్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు సిఆర్పీలు పాల్గొన్నారు.

## వెంకటప్పయ్య కుటుంబ సభ్యుల పరామర్శించిన ఎమ్మెల్యే

**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో వణుకూరు వెంకటప్పయ్య ఇటీవల మరణించగా బుధవారం పామర్రు శాసనసభ్యులు వరల కుమార్ రాజా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వారికి ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పార్టీ నాయకులు కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీహన్ ప్రసాద్ జన్మదిన సందర్భంగా మందుల పంపిణీ



**నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ మనువడు శ్రీహన్ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా బుధవారం డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శ్రీ పూజిత పిల్లల వైద్యశాలలో పేద పిల్లలకు 25 వేల విలువ గల మందులనుదఉచితంగా అందించారు. ఇతరులకు స్ఫూర్తి దాయకంగా పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన కాపా రవీంద్రనాథ్ కూతురు స్ఫూర్తి పట్ల హాస్పిటల్ యాజమాన్యం, రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మందులను డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ సమక్షంలో, నందిగామ ఎమ్మార్వో సురేష్, పూజిత హాస్పిటల్ డాక్టర్ దివ్య చేతుల మీదగా రోగులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ నందిగామ తహసిల్దార్ సురేష్ బాబు, డాక్టర్ దివ్య, చిరుమామిళ్ళ సుబ్బారావు, మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, ఆగస్టు 20, మేజర్ న్యూస్:** రైతుల యోగక్షేమం కోసం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో నందిగామలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులు, రైతు నేతలు, స్థానిక నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుంది. పట్టెడన్నం పెట్టే రైతన్న శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం. రైతుల సంక్షేమం కోసం ఆధునిక, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది," అని అన్నారు. ఈ ఎరువుల విక్రయ కేంద్రం రైతులకు నాణ్యమైన ఎరువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చి, వారి ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, "ఈ విక్రయ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన ధరలకు అందేలా చర్యలు తీసుకుంటాం. రైతులకు సాంకేతిక సలహాలు, నీటి, నేల పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా సమతుల వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం," అని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రైతులకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తూ, సూక్ష్మసేద్యం, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహిస్తోందని సౌమ్య వివరించారు. "మునుపటి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసింది. కానీ, కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తోంది," అని ఆమె పేర్కొన్నారు.ఈ ఎరువుల విక్రయ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులతో పాటు, సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా నందిగామ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది,, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రైతన్నలు, స్థానిక రైతులు, రైతు నేతలు, కూటమి నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని, ఈ కేంద్రం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి



నాగాయలంక ఆగస్టు 20 మేజర్ న్యూస్ : దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నాగాయలంక గ్రామంలోని మెయిన్ సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఆది. రామమోహనరావు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలను అలంకరించారు.

## ఉత్తమ అధికారి విక్టర్ బాబుకు సన్మానం



**గన్నవరం, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** గన్నవరం పట్టణానికి చెందిన ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు తాజాగా స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పొందారు. ఈ నేపథ్యంలో గన్నవరం ఎం.ఈ.ఎఫ్ నాయకులు, సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు దంపతులు సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం సాయంత్రం విక్టర్ బాబు కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు పాల్గొని శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాణిక్యాలరావు మాట్లాడుతూ.. గన్నవరం ప్రాంతానికి చెందిన విక్టర్ బాబు కు మూడోవ సారి బెస్ట్ సర్వీసెస్ అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అనేక ప్రభుత్వేతర సంస్థలతో సయోధ్య కుదుర్చుకుని జాబ్ మేళాలు నిర్వహిస్తూ అనేక మంది నిరుద్యోగులకు విశేష సేవలు అందిస్తున్నారు అని కొనియాడారు. అదే విధంగా సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు మాట్లాడుతూ విక్టర్ బాబు అటు వృత్తిపరమైన అంశాల్లోనే గాక ఇటు సామాజిక అంశాల్లో కూడా వేగంగా స్పందిస్తూ సేవలు అందిస్తూ విశేష కృషి చేస్తారని ఆమె అన్నారు. అనంతరం పలువురు ప్రముఖులు విక్టర్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్ నియోజక ఇన్చార్జి ఏసుబాబు, బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వర్రావు, బొకినాల కోటేశ్వరరావు, పాలిటెక్నిక్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ వి. ఎలీషా, పీ.డీ.వెంకటేశ్వరరావు, రాబర్ట్ జాన్సన్, లాం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అవార్డు సాధించిన జగన్మోహనరావు, బృందం అభినందనీయులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉత్తమ అవార్డీలకు సత్కారాలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బాలికోన్నత పాఠశాల అవార్డు పొందిన అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఇఓ-1 జి. జగన్మోహనరావు ను మండల పరిషత్ ఘనంగా సత్కరించింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ జివిఎస్ అంజనాదేవి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎజెఎల్ నరసింహారావు, వి. ఎలీషారావు, రమణ తదితరులు హెచ్‌ఎం జగన్మోహనరావు ను దుశ్శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఇమ్రాన్ మాట్లాడుతూ పంద్రాగస్టు వేడులలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డు సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకుని యావత్తు గుడ్లవల్లేరు మండలానికే ఆదర్శవంతంగా నిలిపిన అంగలూరు బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం జగన్మోహనరావు, హైస్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందనీయులని అన్నారు. అలాగే జగన్మోహనరావు హెచ్‌ఎం, ఎంఇఓ-1 పదవులకు వన్నెతెస్తూ, విద్యార్థుల అభివృద్ధి పట్ల అంకితభావం, నిబద్ధత, కార్యదక్షత కలిగిన అధికారిగా మండలాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన ఉత్తముడని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది బలరామ్, పంచాయతీ కార్యదర్శులు జయలక్ష్మి, సుధారాణి, భాగ్యరాజ్, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5ను ఆవిష్కరించిన సామ్‌సంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్సంగ్, భారతదేశంలో గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది అధికేవ్ తీవ్రత వాతావరణంలో పనిచేసే వ్యాపార సంస్థలు, నిపుణులను శక్తివంతం చేయడానికి రూపొందించబడిన దృఢమైన, ఎంటర్‌ప్రైజ్-రెడీ టాబ్లెట్. 2024 ఫిబ్రవరిలో ఎక్స్ కవర్ 7 రగ్డ్ స్మార్ట్‌ఫోన్ విజయవంతంగా ప్రారంభించబడిన తర్వాత, భారతదేశంలో గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్, తన ఉన్నత స్థాయి పనితీరుతో, రక్షణ, ప్రజాభద్రత, లాజిస్టిక్స్, తయారీ, ఆరోగ్య సంరక్షణ, రిటైల్, సేవలు వంటి డిమాండ్ ఉన్న, కఠినమైన రంగాల అవసరాలను తీరుస్తుంది. గెలాక్సీ ట్యాబ్ యాక్టివ్ 5 ధర రూ. 49,999 నుండి ప్రారంభం అవుతుంది.

# కృష్ణానది వరద ప్రవాహంను పరిశీలించిన ఎమ్మెల్యే

**నాగాయలంక ఆగస్టు/20 మేజర్ న్యూస్:** నాగాయలంక గ్రామంలోని కృష్ణానది పుష్కర్ ఘాట్ వద్దగల వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద కృష్ణానది వరద ప్రవాహంను అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ బుధవారం వరద ప్రవాహ ప్రాంతాలను సందర్శించి, అధికారులతో కలిసి పరిశీలించి, వారికి తగిన సూచనలు చేసినారు.ప్రకాశం బ్యారేజ్ వద్ద నుండి వరద ప్రవాహము ఎక్కువగా వచ్చుచున్నది కావున మత్స్యకారులు, ఎవరు నది లోనికి వేటకు వెళ్లవద్దని, సందర్శకులు నదిలోకి వెళ్లరాదని, తీరప్రాంత నివాస ప్రజలు,అప్రమత్తమై ఉండ వలెనని,తగు జాగ్రత్తలు పాటించ వలెనని,విపత్కర, పరిస్థితులు ఎదురైన వెంటనే సంబంధిత శాఖ అధికారులను కానీ, హెల్ప్ లైన్ ఫోన్ నెంబ ర్లను గాని, సంప్రదించి నను, పున రా వస కేంద్రాలలో సదుపాయం కల్పించె దరని, తెలియ పర్చినారు. సంబంధిత శాఖ అధికారులు మండల రెవెన్యూ అధికారి సిహెచ్. వీరాం జనేయ ప్రసాద్,ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్, బి బి ఎస్. గణపతి.ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవి,నాగాయలంక గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి జే.వి.వి పవన్ కుమార్,డి.సీ చైర్మన్,బండ్రెడ్డి.నాగ మల్లికార్జున్ రావు, ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు, కూటమి నాయకులు పెద్ద



లు రేమాల బాబురావు, తలశిల.స్వర్ణలత, మాదివాడ అర్జునరావు, మం డవ బాలవర్ధినరావు,తలశిల శివశంకర్, బండ్రెడ్డి మల్లికార్జున్, ముమ్మారెడ్డి సురేష్, మత్స్యకార సంఘంనాయకులు, సమీప ప్రాంత నివాసస్తులు పాల్గొన్నారు.

# పామర్రులో ఇష్టానుసారంగా అక్రమ లేఅవుట్లు

**నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు**

**పెద్దమద్దాలి గ్రామంలో అనధికార లేఅవుట్**

**పామర్రు ఆగస్టు 20 మేజర్ న్యూస్:** మండల పరిధిలో ఇష్టానుసారంగా అక్రమ లే అవుట్లు వెలుస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. లే అవుట్లపై స్థానికులు ఫిర్యాదు చేసినా సిఆర్డిఏ అధికారులు కానీ, స్థానిక గ్రామపంచాయతీ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు కానీ స్పందించకపోవడం వివాదాస్పదంగా మారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెంచర్లు వెలుస్తున్నా, వెంచర్ యాజమాన్యాలు నిబంధనలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి భారీ స్థాయిలో గండి పెడుతున్నా అధికారులలో కనీస చలనం లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. మండలంలోని పెద్దమద్దాలి గ్రామం లో 3.75 ఎకరాలలో ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్ వేశారు. సిఆర్డిఏ అనుమతులు లేకుండా వెంచర్ వేయడంతో పలు ఫిర్యాదులు అందాక అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ అక్రమ లేఔట్ వద్ద పంటబోదెలో 4 చోట్ల తూములు వేసి 4 రోడ్లు వేసి




చుట్టు పక్కల రైతులకు తీవ్ర ఇబ్బం దులు కలిగిన్నున్నారు. కల్వర్టులం కట్టకుండా తూతూమంత్రంగా తూములతో సరి పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిఆర్డిఏ అధికారులు, పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసినా వాటిని పట్టించుకోకుండా సదరు వెంచర్ యజమాన్యం వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం పెదమద్దాలి గ్రామపంచాయతీ అధికారులు ఇది అక్రమ లేఅవుట్ అని పేర్కొంటూ బ్యానర్ ఏర్పాటు చేశారు. అయినప్పటికీ లేఅవుట్ నిర్వాహకులు ప్లాట్లను విక్రయించేందుకు సన్నాహాలు చేస్తూనే ఉన్నారు. కాగా త్వరలోనే ఈ వెంచర్ పై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిఆర్డిఏ అధికారులు పేర్కొనడం గమనార్హం.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని జరుపుకోండి



**ఎలాంటి ప్రమాదాలకు తావివ్వొద్దు**

**మండపాలకు అనుమతులు తప్పనిసరి**

**జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే విగ్రహాలకు, చలువ పందిళ్లకు ఊరేగింపు, ఇతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేందుకు పాటించవలసిన నియమ నిబంధన గురించి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలియజేశారు.

**గణేష్ మండపాల నిర్వాహకులకు మార్గదర్శకాలు 2025 అనుమతులు & చట్టపరమైన చర్యలు**

– గణేష్ ఉత్సవాల కోసం మండపం ఏర్పాటు చేయాలనుకునే ప్రతి ఉత్సవ కమిటీ సంబంధిత పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ/గ్రామ పంచాయతీ నుండి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలి.

– అనుమతి పత్రంలో సూచించిన నిబంధనలను తప్పక పాటించాలి. ప్రైవేట్ స్థలంలో మండపం ఏర్పాటు చేస్తే, స్థల యజమాని నుండి రాతపూర్వక అనుమతి తప్పనిసరి.మండపం ఏర్పాటు చేసే ప్రదేశానికి సంబంధించిన అనుమతి పత్రాల ప్రతులు మండపంలో అందుబాటులో ఉంచాలి.

**పర్యావరణ పరిరక్షణ..** పర్యావరణ కాలుష్యం జరగకుండా మట్టి గణపతి విగ్రహాలు మాత్రమే ప్రతిష్టించాలి. మండపాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఉత్సవాలు ముగిసిన తరువాత విగ్రహ నిమజ్జనం కోసం ప్రభుత్వం గుర్తించిన నిమజ్జన ఘాట్లను మాత్రమే ఉపయోగించాలి.

**భద్రతా చర్యలు...** ప్రతి మండపం వద్ద సీ సీ కెమెరాలు,ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ఉత్సవాల కాలంలో ప్రతి మండపంలో కనీసం 5 నుండి 10 మంది వాలంటీర్లు విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేయాలి.ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి.

**శాంతి & సామరస్య వాతావరణం...** పోలీస్ శాఖ సూచించిన మార్గదర్శకాలను గౌరవంగా పాటించాలి.ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలి. ఇతర మతస్థుల భావాలను దెబ్బతీయకుండా సోదరభావంతో, పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలి. శాంతి భద్రతను కాపాడటానికి పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలి.

**బాధ్యత & సమన్వయం**

ఎటువంటి అపశృతి, వివాదం, చట్టవిరుద్ధ కార్యకలాపం జరిగినా దానికి పూర్తిగా ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలి. ప్రతి మండప నిర్వాహకులు పోలీసు శాఖతో నిరంతర సమన్వయం కొనసాగించాలి. విగ్రహం నిమజ్జనం చేసే సమయం, రూట్, నిమజ్జనం చేసే ప్రదేశం తప్పనిసరిగా పోలీసు వారికి తెలియజేయాలి.

**శబ్ద కాలుష్యం & ఇబ్బందులు**

అధిక శబ్దం కలిగించే డీ జే సౌండ్ సిస్టమ్స్, డ్రమ్స్, మైకులు వాడరాదు. బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధం.మండపాల దగ్గర రాత్రివేళల్లో లౌడ్‌స్పీకర్లు వినియోగించరాదు.

**ట్రాఫిక్ & రోడ్ల వినియోగం**

రోడ్లను ఆక్రమించి మండపాలు ఏర్పాటు చేయరాదు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఊరేగింపులు నిర్వహించరాదు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలి.

**వివాదాస్పద చర్యలు**

వివాదాస్పద స్థలాలు, మతపరమైన లేదా రాజకీయ ఉద్రిక్తత ఉన్న ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయరాదు.ఇతరులను రెచ్చగొట్టేలా ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేయరాదు. విభజన, ద్వేషం, అసభ్యత కలిగించే ఏ కార్యక్రమాలు కూడా నిర్వహించరాదు.

**అనుమతి లేని కార్యక్రమాలు**

పోలీస్ శాఖ అనుమతి లేకుండా ఊరేగింపులు నిర్వహించరాదు. డీ జే బాణసంచా, మద్యం సేవనాలు, జూదం, అసాంఘిక చర్యలు ఉత్సవ మండపాల వద్ద జరగకూడదు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, భక్తి వాతావరణంలో, శాంతి సామరస్యంతో జరగాలి. ప్రతి మండప నిర్వాహకుడు పోలీసు శాఖతో సహకరించి, చట్టపరమైన నియమాలు పాటిస్తూ,పర్యావరణ పరిరక్షణతో కూడిన, పరిశుభ్రమైన ఉత్సవాలను నిర్వహించాలి అని ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు.

## డా.నాగరాజు మాస్టారికి గిడుగు రామమూర్తి పురస్కారం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరుకు చెందిన కవి తెలుగు పండితులు డా. పెద్దగమళ్ళ నాగరాజు మాస్టారుకు గిడుగు రామమూర్తి పురస్కారాన్ని బుధవారం విజయవాడలో అందుకున్నారు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి జాతీయ కవి సమ్మేళనంలో ఈ అవార్డును అందజేశారు తెలుగు భాషా విశిష్టత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ విశిష్ట సేవలను అందిస్తున్నందుకు గాను ఈ అవార్డును అందజేశారు. తెలుగు భాషా దినోత్సవ జాతీయ శతాధిక కవి సమ్మేళనం పురస్కరించుకొని అక్షర అభినందనలతో ఈ పురస్కారం అందజేస్తున్నట్లు సంస్థ సీఈవో యూ వెంకటరత్నం జాతీయ కన్వీనర్ డి ఉషారాణి తెలియజేశారు ఉపాధ్యాయులు పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగరాజు మాస్టారును అభినందించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలనుండి పలువురు కవులు గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన చైర్మన్



**నందిగామ, ఆగష్టు 20, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని రామన్నపేట ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మరమ్మత్తు పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ ,కామ బాబురావు ,అచ్చి చిన్న బాబు ,ఇంజనీరింగ్ సెక్రటరీ జగదీష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి పట్టణంలో ఎన్టీఆర్ పార్కు వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అవని గడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని, కంప్యూటర్ రంగంలో భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లిన మహనీయుడు అని ఆయన కొనియాడారు.



యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కలిపించి భారతదేశ రాజకీయాల్లో యువతని ప్రోత్సహించినటువంటి మహనీయుడు రాజీవ్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి భాస్కరరావు తల తోటి సాల్మన్ రాజు చల్లపల్లి వెంకటేశ్వరరావు చోడా బత్తిన ఆదినారాయణ సీతారామరాజు ఉప్పాల సాంబశివరావు గాజుల తాతారావు మోపిదేవి వెంకటేశ్వరరావు వేముల అంకం బొట్లు కనికి శెట్టి సుబ్బారావు సయ్యద్ బాషా అబ్దుల్ ముజీబ్ సయ్యద్ హుస్సేన్ మాతంగి నరసింహారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 101 మంది లబ్ధిదారులకు రూ.82 లక్షల 3వేల 433లను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల వైద్య ఖర్చులకు ఉదారంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం దరఖాస్తు చేసిన పేదలకు సాధ్యమైనంత వేగంగా ఆర్థిక సహాయం అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరూపిస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 101 మంది లబ్ధిదారులకు రూ.82,03,433 సహాయం మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారుల తరఫున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం

**వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ జారీ చేయండి**

**నగరపాలకసంస్థ కమిషనర్**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** గుర్తింపు కార్డు ఉంటేనే వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతని, వీధివిక్రయ దారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అధికారులను ఆదేశించారు. వీధివిక్రయదారుల చట్టం 2014 ప్రకారం విజయవాడ నగరంలో వివిధ రకాల వీధి వ్యాపారములు చేస్తున్న వీధి వ్యాపారస్తులందరు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్లను పొందవలెనని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ పట్టణంలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శిల ద్వారా సర్వేలో పాల్గొన్న ప్రతి వీధివిక్రయదారులు గుర్తింపు కార్డు వెండింగ్ సర్టిఫికెట్ పొందుటకు 200 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఈ రుసుము కమిషనర్ విఎంసి టౌన్ వెండింగ్ కమిటీ పేరుతో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ విజయవాడ బ్రాంచ్ ఖాతా నెంబర్. 010101000025000, ఐఎఫ్ఎస్సి కోడ్ : IOBA0000101 నకు జమచేసి చెల్లించి తగు రసీదు / చలానా / కౌంటర్ ఫాయిల్ లను, యుపిఐ ద్వారా పేమెంట్ చేయువారు ఫోన్ స్క్రీన్ షాట్ ప్రింట్ కాపీ లను యు.సి.డి విభాగములో, వి.యం.సి కార్యాలయములో సమర్పించవలెనని కమిషనర్ అన్నారు. గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేయగలరని, లేనిచో వీధి లో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఉండదని, వీధి వ్యాపారస్తుల సర్వేలో పాల్గొని గుర్తింపు కార్డు కోసం రూ.200ల రుసుము విజయవాడ నగరపాలక సంస్థ వారికీ చెల్లించవలెనని కమిషనర్ అన్నారు.

# నగరంలో తొలి యు & ఐ రిటైల్ స్టోర్

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీతార నభా నటేష్..**






**విజయవాడ, ఆగస్టు 20, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ గాడ్జెట్, యాక్సరీస్, ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన యు & ఐ మొట్టమొదటి ప్రత్యేకమైన రిటైల్ స్టోర్‌ను విజయవాడలోని గవర్నర్‌పేట్‌లోని ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్‌లో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు నటి నభా నటేష్ ముఖ్య అతిథిగా హాజరై యు & ఐస్టోర్‌ను ప్రారంభించారు. ఇందులో సంస్థ డైరెక్టర్ పరేష్ విజ్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రత్యేక స్టోర్‌లతో తమ విస్తృత శ్రేణి ఉత్పత్తులను, ఆడియో పరికరాలు, బ్యాటరీ, మొబైల్ యాక్సెసరీస్, లైఫ్ స్టైల్ గాడ్జెట్‌లను అందిస్తున్న యు & ఐ ఆంధ్రప్రదేశ్‌లోని కస్టమర్‌లకు కూడా ఈ సేవలు అందిస్తూ తన ప్రశస్తిని మరింత బలోపేతం చేస్తోంది. విజయవాడలోని ఔట్‌లెట్.. బ్రాండ్ యొక్క నూతన ఆవిష్కరణలను, బ్రాండ్ బెస్ట్ సెల్లింగ్ ఉత్పత్తులను ఒకే వేదికలోకి తీసుకువస్తుందన్నారు. ఈ సందర్భంగా యు & ఐ డైరెక్టర్ పరేష్ విజ్ మాట్లాడుతూ.., "మా మొట్టమొదటి ప్రత్యేక స్టోర్‌ను విజయవాడకు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రారంభం మా రిటైల్ విస్తరణ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, అంతేకాకుండా భారతదేశం అంతటా మేము పొందుతున్న ఆదరణ, ప్రోత్సాహం ఇక్కడి వినియోగదారులు కొనసాగిస్తారని, యు & ఐ ఉత్పత్తులను స్వీకరిస్తారని మేము విశ్వ సిస్తున్నాము" అని తెలిపారు. యు & ఐ రిటైల్ భాగస్వామి జశ్వంత్ మాలి, ప్రకాష్ మాలి యాజమాన్యంలోని విజయవాడ స్టోర్.. బ్రాండ్ యొక్క రిటైల్ విస్తరణలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

స్థానిక మార్కెట్లో వారి నైపుణ్యం బ్రాండ్ యొక్క ఉనికిని మరింత ఉన్నతంగా నడిపిస్తుందని, ఈ ప్రాంతంలోని కస్టమర్లతో బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తున్నాయని భావిస్తున్నారు. విజయవాడలోని ఈ నూతన ప్రత్యేక స్టోర్ దేశంలోని ప్రధాన నగరాల్లోని రిటైల్ దుకాణాల ద్వారా దాని లైవ్-కస్టమర్ సేవలను బలోపేతం చేయాలనే యు & ఐ సంస్థ నిబద్ధత, శాశ్వత దృక్పథంలో భాగం. వినియోగ దారులు ఇప్పుడు స్టోర్ ను సందర్శించి ఉత్పత్తులను ప్రత్యక్షంగా ఎంపిక చేసుకోవచ్చు. ఈ వేదికగా బ్రాండ్ యొక్క శిక్షణ పొందిన సిబ్బంది, నిపుణుల మార్గనిర్దేశంతో, వారందించే సమాచారంతో అనువైన ప్రొడక్ట్స్ ను కొనుగోలు చేయవచ్చు.

# శ్రీకాకుళం జిల్లాకు సర్దార్ గౌతు లచ్చన్న పేరు పెట్టాలి

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందించిన,సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. గౌతు లచ్చన గౌరవార్థం ఆయన జయంతి అధికారికంగా నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందించారు. జిల్లాల పేర్ల మార్పు కోసం జారీ చేసిన జిఓ ఆర్టీ నెం.1378 ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు "సర్దార్ గౌతు లచ్చన్న" పేరు కేటాయించాలని ఆయన మంత్రిని విన్నవించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా జీవితాన్ని అంకితం చేసిన లచ్చన్న,సర్దార్ వల్లభభాయ్ పటేల్ తరువాత "సర్దార్" బిరుదు పొందిన అరుదైన గౌరవాన్ని లచ్చన్న అందుకున్నారు.పేదల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పోరాడారు. సత్యనిష్ట, ధైర్యం, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఈ మహనీయుడి పేరు జిల్లాకు కేటాయించడం ద్వారా శ్రీకాకుళం ప్రజలకు గౌరవం చేకూరుతుందని జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. జిల్లా ప్రజల మనసులో అపారమైన గౌరవం ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న పేరును జిల్లాకు కేటాయించడం స్థానిక అభిమానం, చారిత్రక గౌరవానికి కూడా నిదర్శనంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఆలోచనకు మద్దతు పలుకుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.స్వాతంత్ర్య సమర యోధుడుగానే కాకుండా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అండగా సామాజిక న్యాయం కోసం వారి పక్షాన ఉద్యమ పోరాటాలు చేసి సాధించిన మహోన్నత వ్యక్తిగా సర్దార్ గౌతు లచ్చనకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంటే రెండు తెలుగు రాష్ట్రల వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానుల నుండి ప్రభుత్వనికి హర్షం వ్యక్తం అవుతుందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు కుదరకపోతే మరో జిల్లాకు అయినా సర్దార్ గౌతు లచ్చన పేరు పెట్టాలని కోరారు. శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి సత్య ప్రసాద్ ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానని తెలిపారు.



## పేర్ని కిట్టుకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

**పెదపారుపూడి ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల యువజన విభాగం కోఆర్డినేటర్ గా నియమితులైన పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ను పెదపారుపూడి మండలం నాయకులు కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి పేర్ని నాని కుమారుడు, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త గా ఉన్న పేర్ని కిట్టు సారథ్యంలో ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పరిధిలోగల నూతన ఐదు జిల్లాలలో పార్టీ పటిష్ట పడుతుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగం సురేష్, పార్టీ సీనియర్ నాయకుడు గోళ్ళ సోమేశ్వరరావు, వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అలా రమేష్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీకుర్తి వరప్రసాద్ మచిలీపట్నంలో పేర్ని కిట్టును కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు.

## కృష్ణా నది వరదను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చిన జెసి గీతాంజలి శర్మ



**పమిడిముక్కల ఆగస్టు 20 మేజర్ న్యూస్ :** ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు నీటిని విడుదల చేయడంతో పమిడిముక్కల మండల పరిధిలోని కృష్ణా నది పరివాహ ప్రాంతాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. మండల పరిధిలోని లంకపల్లి, ఐనపూరు గ్రామాలను సందర్శించిన ఆమె ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలకు చెందిన ప్రజలు ఎవరు కృష్ణా నది వద్దకు వెళ్లవద్దని, పశువులను కడగవద్దని, అలాగే లంక గ్రామాలలోనికి వెళ్ళవద్దని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ తో పాటు ఉయ్యూరు ఆర్డిఓ హేలా షారోన్, స్థానిక తహసిల్దార్ సిహెచ్. నవీన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా పదోన్నతులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పరిషత్ కార్యాలయాలలో పనిచేయుచున్న సీనియర్ అసిస్టెంట్లు ఆరుగురికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా బుధవారం పదోన్నతి కల్పించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కన్నమనాయుడు, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999